RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

మంగళవారం 26 ఆగస్టు 2025 quicktodaynews.com





## డీలర్ల కమిషన్ వెంటనే చెల్లించాలి

### నిరసన వ్యక్తం చేసిన రేషన్ డీలర్లు

రాయికల్ పట్టణం ఆగస్టు26( క్విక్ టుడే న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో తమకు చెల్లించవలసిన ఐదు నెలల కమిషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాయికల్ మండలం కు సంబంధించిన రేషన్ డీలర్లు నిరసన వ్యక్తం చేశారు, రాయికల్ మండలంలో రేషన్ డీలర్ అందరూ కలిసి తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం వినతి పత్రాలను అందించారు, ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రేషన్ డీలర్లు ప్రతినెల పారదర్శకంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని కానీ గత ఐదు నెలలుగా ప్రభుత్వం మాకు రావాల్సిన కమిషన్ అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం మూడు నెలల బియ్యం పంపిణీ ఉదయం నుంచి సాయంత్రం వరకు పంపిణీ చేశామని అన్నారు గత ఐదు నెలలుగా కమిషన్ రాకపోవడంతో మేము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు రావలసిన కమిషన్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాయికల్ మండలంకు చెందిన రేషన్ డీలర్లు. కే శ్రీనివాస్. ఎస్ మురళి. సిహెచ్ రాజలింగం. బి రతిలాల్. జి హరికృష్ణ. సిహెచ్ రాజు జి నర్సయ్య. ఏ లావణ్య. జి బాపిరెడ్డి. కే రత్నాకర్ రావు. పి శ్రీనివాస్. కే సంజీవ్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సత్తా చాటిన శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ విద్యార్థులు




మల్లాపూర్, ఆగస్టు25 (క్విక్ టుడే న్యూస్):

వీఎంఎస్ హంటర్ షోటోకన్ కరాటే అసోసియేషన్ వారు నిర్వహించిన 3వ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ హైదరాబాద్ లోని చింతల్ లో జరిగింది. ఆగస్టు 24వ తేదీన జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మొత్తం 60 ఈవెంట్స్ నిర్వహించగా, టైటిళ్ల కోసం వందలాది మంది విద్యార్థులు పోటీపడ్డారు. ఇందులో మల్లాపూర్, గోకుల్ నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ స్టూడెంట్స్ సత్తా చాటారు. మొత్తం 8 గోల్డ్ మెడల్స్ సాధించి ప్రతిభ చూపారు. వీరిలో నాగ సూరజ్ 3 గోల్డ్ మెడల్స్, హర్ష వర్ధన్ రెడ్డి 3 గోల్డ్ మెడల్స్, శివచరణ్ 1 గోల్డ్ మెడల్, అనిరుద్ 1 గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ ఆవరణలో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్. తమ విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ ఉందని, చదువుతో పాటు ఆటపాటల్లో ముందుండేలా తాము శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఇలాంటి నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్ లో తమ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించడంలో కరాటే మాస్టర్ ఎం. పృథ్వి కుమార్ శిక్షణ, కృషి వెలకట్టలేనిది అన్నారు. ముందు ముందు ఇలాంటి ఎన్నో ఈవెంట్స్ లో పాల్గొంటూ మళ్ళీ మళ్ళీ తమ స్టూడెంట్స్ ఆధిపత్యాన్ని చాటుతారని బలంగా నమ్ముతున్నామని అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పీర్జాదిగూడ, ఆగస్టు25 (క్విక్ టుడే న్యూస్):



పిఎంఐ వర్క్స్ (ఎబి స్విచ్ రిపేర్) కారణంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో మంగళవారం విద్యుత్ అంతరాయం ఉండనుంది. 11 కేవీ పీర్జాదిగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్పీ డీసీఎల్ ఏఈ ఆర్.సత్యనారాయణరెడ్డి ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. బాలాజీ నగర్ రోడ్ నం 1,2,3, ఆదర్శ నగర్ రోడ్ నెంబర్ 1, రామకృష్ణ నగర్ బీఎస్ఎన్ఎల్ కాలనీ, చెన్నా రెడ్డి కాలనీ, పీర్జాదిగూడ విలేజ్, శ్రీ కృష్ణ కాలనీ, బొమ్మల లక్ష్మయ్య కాలనీ, శ్రీపురి కాలనీ, బ్యాంక్ కాలనీ, రేచా, పరమేశ్వర కాలనీ, వెంకట సాయి నగర్, మారుతి నగర్ భవాని నగర్, వినకాయ నగర్, శ్రీ సాయి ఆర్టీసి కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. దయచేసి విద్యుత్ సిబ్బందికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

తొర్రూర్ ఆగస్టు 25(క్విక్ టుడే న్యూస్)

పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో గల డబుల్ బెడ్ రూమ్ లో వద్ద ఓవ్యక్తి సిగరెట్ తాగుతూ అనుమానాస్పదంగా కనిపించిన సంఘటన పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరణ మేరకు సోమవారం అదనపు ఎస్సై శివకుమార్ ఉదయం 10 గంటలకు సిబ్బందితో అన్నారం రోడ్డులో పెట్రోలింగ్ చేయుచుండగా డబుల్ బెడ్ రూముల దగ్గర అనుమానస్పదంగా సిగరెట్ తాగుతూ కనిపించడంతో వెంబడించి పట్టుకొని విచారించడంతో అతని పేరు గంధం రాజు,తండ్రి బాబు రాజ్, వయసు 24 సంవత్సరాలు,కులం బేడ బుడగ జంగాలు,గ్రామం అమ్మపురం అతను అదే గ్రామానికి చెందిన తన స్నేహితుడైన కళ్యాణ్ విజయ్ తండ్రి రాజు వయసు 24 సంవత్సరాలు కులం బేడా బుడగ జంగాలు అను అతని దగ్గర 2600 రూపాయలకు కొనుగోలు చేసి సిగిరెట్ కొనుక్కొని అట్టా సిగరెట్లలో గంజాయి నింపుకొని త్రాగుతుండగా అతని వద్ద ఉన్న 51 గ్రాముల గంజాయి 2550 రూపాయల విలువగల 51 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని అదనపు ఎస్ఐ శివకుమార్ తెలిపారు..

# కనిపించని ఫుడ్ సేఫ్టీ అధికారులు

### బేకరీలో బూజు పట్టిన కేకులు అస్వస్థత గురవుతున్న కొనుగోలుదారులు

తొర్రూర్ ఆగస్టు 25(క్విక్ టుడే న్యూస్)





పట్టణ కేంద్రంలోని బెంగళూరు అయ్యంగారి బేకరీ బూజు పట్టిన కేకులను ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా విక్రయించడం స్థానికులను భయ భ్రాంతులకు గురిచేస్తున్న సంఘటన ఆదివారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. ఆదివారం సాయంత్రం ఓ కుటుంబం బేకరీలో కొనుగోలు చేసిన కేక్ తిని వాంతులు విరేచనాలతో అస్వస్థతకు గురికాగా బాధితులను వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి తరలించగా వైద్యులు కాలం చెల్లిన ఆహారం తినడం వల్లె ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు కనిపిస్తున్నాయని తేల్చి చెప్పారు.ఈ సంఘటనతో పట్టణంలో కలకలం రేపింది.కుటుంబ సభ్యులు బేకరీపై గొడవకి దిగారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఒకవైపు బేకరీలు పేరుకు బ్రాండ్లతో మోసం చేస్తుంటే.. లోపల మాత్రం నాసిరకం పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడుతున్నారు అంటూ స్థానికులు మండిపడుతున్నారు.కాలం చెల్లిన పదార్థాలను దాచిపెట్టి అమ్మడం ఎంత నిర్లక్ష్యమో ఫుడ్ సేఫ్టీ అధికారులు గమనించాలని డిమాండ్ చేస్తున్నారు.సాధారణ పౌరుడు తన పిల్లల కోసం కేక్ కొనుక్కుంటే.. అది ప్రాణానికి ముప్పుగా మారడం ఏమిటి..? ఇలాంటి సంఘటనలు ఆగాలంటే సంబంధిత అధికార విభాగం వెంటనే బేకరీపై దాడులు చేసి,శాంపిల్స్ సేకరించి,కఠిన చర్యలు తీసుకోవాలి అని ప్రజలు గళమెత్తుతున్నారు.

# స్థానిక సమస్యలపై తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

మాడుగులపల్లి, ఆగస్టు 25 (క్విక్ టుడే న్యూస్):



మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి మండల సమస్యలపై వినతి పత్రం సమర్పించనైనది. బిజెపి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో గుంతలగా ఉన్న రోడ్లను మరమత్తులు చేయాలి. పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి. మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి. మరుగుదొడ్లను, డ్రైనేజీలను నిర్మించాలి, కొత్త పెన్షన్లను మంజూరు చెయ్యాలి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చెయ్యాలి, జాతీయ కుటుంబ ఆర్థిక సహాయం పథకానికి సంబంధించి కుటుంబ వార్షిక ఆదాయం 60,000 వేయిలుగా ధ్రువీకరించలి, రైతులకు యూరియా కొరత లేకుండా పరిష్కరించాలి, డి39, డి40 కాల్వ ద్వారా చెరువులను నింపాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మకంటి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శులు వేముల లక్ష్మణ్, జక్క ఇందిరా, సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు, యువమోర్చా అధ్యక్షులు రాజవరపు గురుస్వామి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాచకొండ దశరధ, జిల్లా నాయకులు చిలుముల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు పల్నాటి రామ్ రెడ్డి, బోలగాని ప్రభాకర్ గౌడ్, బూతు అధ్యక్షులు గంగరాజు, వెంకన్న, సైదులు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసును ప్రారంభించి ప్రజల కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర ఆగస్టు 25(క్విక్ టుడే న్యూస్)





పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజల రవాణా అవసరాలను తీర్చే దిశగా మరో అడుగు ముందుకు పడింది. పెద్దవంగర మండలం ఉప్పరగూడెం గ్రామంలో,తొర్రురు నుండి ఉప్పరగూడెం పెద్దవంగర మీదుగా హైదరాబాద్ జగద్గిరిగుట్ట వరకు నూతన బస్సు సర్వీస్‌ను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు..ఈ బస్సు సర్వీస్ ప్రారంభం ద్వారా పెద్దవంగర, ఉప్పరగూడెం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు హైదరాబాద్ చేరుకోవడంలో,అలాగే దైనందిన రాకపోకల్లో సౌకర్యం కలుగుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు..ప్రజల అభ్యర్థన మేరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయడంలో ప్రత్యేకంగా కృషి చేసినందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఆర్టీసీ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..

# లబ్ధిదారులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

### రెండు పడక గదులను తనిఖీ చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు25 (క్విక్ టుడే న్యూస్):

రెండు పడక గదుల నివాస ప్రాంతంలో అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి ఆదేశించారు. శామీర్‌పేట మండలంలోని మురహరపల్లి గ్రామంలోని రెండు పడకల గదుల(అపార్ట్మెంట్) సముదాయాలను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. డబుల్ బెడ్రూంలలో సరిపడ నీటి వసతి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఫారెస్టు అనుమతులలో కొంత జాప్యం జరుగుతున్నందున , పరిపాలన అనుమతులకై ఉన్నత అధికారులతో సంప్రదించి, సత్వరమే పరిష్కరించాలని అటవీ, మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ముచ్చటిస్తూ వారి యొక్క సమస్యలు ఎమైనా ఉన్నాయా అని అడుగా, ప్రహారిగోడ నిర్మించాలని కలెక్టర్కు విన్నవించగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ప్రహారి గోడ నిర్మాణాకి అయ్యే కావల్సిన నివేదికలు వెంటనే సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరెంట్ తో పాటు ఇంకా ఏమైనా మిగిలి ఉంటే అట్టి పనులు త్వరతగతిన పూర్తి చేయాలని అలాగే అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం రాంపల్లి సమీపంలో నిర్మించిన రెండు పడక గదులను సందర్శించి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రమణమూర్తి, శామీర్‌పేట తహాశీల్లార్ యాదగిరి రెడ్డి, అటవీ శాఖ, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ, మిషన్ భగీరథ శాఖ అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



